## ఈ వారం కథ

# తలనొప్పి

-ఎ.వి.రెడ్డిశాస్త్రి

మాలినీదేవికి వల్లమాలిన తలనొప్పిగా వుంది. రాత్రి జరిగిన పార్టీలో ఫ్రెండ్స్ బలవంతంచేసి కాస్త ఎక్కువగా జిన్ తాగించేశారావిడచేత. దాని మీదట్, తెలిసీ తెలియని ఆ స్థితిలో, పళ్లేలకి పళ్ళేలు కోడి మాంసం లాగించేసింది. ఏతావాతా తిన్నదరక్క, నిద్రపట్టక, తెల్లారీటప్పటికి సమ్మెటల్తో బాత్తున్నట్టు తల నొప్పొచ్చి పడిపోయిందావిడకి. ఈ చికాకు చాలదన్నట్టు రాత్రి నుంచీ వానోటి తినేస్తోంది.

బ్లడీ తల నొప్పొకటే అయితే, దాని కొమ్ములు ఎలా విరిచి పారీయాలో మాలినీదేవికి బాగా తెలుసు. రెండే రెండు పవర్‌ఫుల్ టేబ్లెట్స్ మింగి, మగ్గుడు బీర్ నోట్లో పోస్కొని, ఏసీ ఆన్‌చేసి, ముసుగుతన్ని తొంగుంటే, తల నొప్పయీది, దాని బాబయీది, తోకముడిచి పరుగు తియ్యదూ! కానయితే, కాస్సేపు కళ్ళు మూసుకొని పడుక్కోడాని క్కూడా వీల్లేని దిక్కుమాలిన చావొచ్చి పడిందే యివాళ! గెస్టుల్తగలడుతున్నారు కదా లంచ్‌కి! వస్తున్న వాళ్లేమో లాకాయి లూకాయి గెస్టులు కారే! సాక్షాత్తూ ఇన్‌కమ్‌టేక్స్ అసిస్టెంట్ కమిషనర్ గారున్నూ, వారి భార్య గారూ దయచేస్తున్నారు భోజనానికి వాళ్లతో పాటుగా, యిష్టసభ్యుడిలా విజయవాడ నుండి మరో ఇన్‌కమ్‌టేక్స్ ఆఫీసర్ కూడాను. మాలినీదేవి భర్త తన ఫ్యూచర్‌ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన లంచ్ యిది. ఈ డిన్నర్ డిప్లమసీని ఎన్ని తంటాలు పడైనా విజయవంతం చేసే బాధ్యత మాలినీదేవి మీద వుంది. ఇలాటి క్రూషియల్ టైమ్‌లో తలనొప్పి తనని నమిలి మింగేస్తోందే! అది చాలదన్నట్టు ఈ ముష్టిదెం... వానొకటి! మాలినీదేవి హైసర్కిల్స్‌లో మువ్ అవడం నేర్చుకున్నప్పట్నుండీ, ఎప్పడేనా టెంపర్ లూజ్ అయితే, మగాళ్లు తిట్టే తిట్లు కూడా తిట్టడం నేర్చుకుంది. అయితే, చాలా డిస్క్రీట్‌గా తన తిట్లని మోస్ట్ ఎప్రోప్రియేట్ అని భావించే సర్కిల్ లోనే తిడుతుంది.

కాని యివాళ, యీక్షణం తన ప్రాణాలు తోడేస్తున్న తలనొప్పినీ, చీడలాగ తగులుకున్న వానవీ, పేకల మీద కత్తిలా తయారయిన లంచ్ ఎంగేజిమెంట్‌నీ తల్చుకొని చాలా ఘోరమైన తిట్టుతిట్టేసింది. తీరా తిట్టేసేక గతుక్కుమంది పని వెధవల చెవుల్లో పడిపోయే యేమో తన తిట్లని. చుట్టు పక్కల నౌకర్లెవరూ లేకపోవడం గమనించి 'హమ్మయ్య!' అనుకుంది. ఇంతలో మరో వుప్పెనొచ్చి పడింది. వున్న దరిద్రాలు చాలవన్నట్టు, కరంట్ కూడా కునికేసింది. అంటే ఏవిటన్నమాటా, పై నున్న నీళ్ళ టేంక్‌లోకి వాటర్ పంపవదన్న మాట. చచ్చినట్టు కింద నుండి నీరు మోయింపించి, ఆ నిలువెత్తు సేలం స్టీలు డ్రమ్ము నింపించాలి. ఆ వెధవ పెంటన్నగాడు ఎక్కడ తగలడ్డాడో ఏవిటో!

మెట్ల దగ్గర నిలబడి "పెంటన్నా, పెంటన్నా"



అని కేకవేసింది, మాలినీదేవి. ఆవిడ వేసింది గావుకేకే అయినప్పటికీ, బహుశా వానవల్ల కాబోలు, ఆ కేక వినపళ్లేదు పెంటన్నకి. గట్టిగా గొంతెత్తి అరవడం కాదుగాని, మాలినీదేవికి తలనొప్పి మరికాస్త పెరిగింది. పిల్చి పిలవగానే పరుగెత్తుకు రావలసిన పెంటన్న రాకపోవడమా? కోపంతో పిచ్చెక్కినంత పనయిందావిడకి. దాంతో చరచరా మేడమెట్లు దిగి, సర్వెంట్ క్వార్టర్స్‌కి ఎదురుగా వున్న వరండాలో కొచ్చి "ఒరే వెధవా, పెంటిగా, ఎక్కడ సచ్చావురా!" అని గర్జించింది. గర్జనలు వినిపించినట్టున్నాయి పెంటన్నకి, మెల్లిగా మూలుగుతూ బయటి కొచ్చేడు. వాడి తలకి గట్టిగా బిగించి కట్టిన నాగులగా వంచావుంది. కణతలకి కచ్చేరాల పట్టుంది. అడుగులు భారంగా వేస్తూ, మూలుగుతూ మాలినీదేవిని సమీపించేడు ముసలి పెంటడు.

ఇక్కడో చిన్న అప్రస్తుత ప్రసంగం. ముసలి పెంటడు నిజానికి అంత ముసలివాడేం కాదు. అయితే, మితిమీరిన శరీరకష్టం, అర్థాకలి బతుకుతో వాడికి రావలసిన టైమ్ కంటే ఎంతో ముందుగా వచ్చేసింది ముసలివాలకం. నిజానికి పెంటన్న వయస్సు కంటే మాలినీదేవి వయస్సే కాస్త ఎక్కువగా వుండవచ్చునేమో కూడాను! కాని వీడి తిండేవిటి, ఆవిడ తిండేవిటి? పాలు, పళ్ళు, మీగడ, మాంసాలు, చేపలు, గుడ్లూ ఈవిడ తిండయితే, గంజినీళ్లు, పచ్చడి మెతుకులు వాడితిండి. ఆవిడ తిన్న తిండివల్ల మాలినీదేవి పచ్చని పసిమి ఛాయతో నడుస్తున్న బంగార బొమ్మలా కనిపిస్తుంటే, మూలిగే ముసలి కళే బరంతో బతుకు నీడ్చు కొస్తున్నాడు ముసలి పెంటడు.

ఈ భోజనాలు, బలువులు సంగతలా వుంచి, సర్వెంట్ క్వార్టర్స్ నుండి మూలుగుతూ వచ్చిన పెంటన్నను చూసి మాలినీదేవి ఏం చేసిందట?

చిందుల్తొక్కడం ప్రారంభించింది. "రాస్కెల్, తలబద్దలయి పోతోంది ఓ పక్క నుండి – అయినా చెవి కోసిన మేకలా అరుస్తున్నాను నీ కోసం. ఉలకవు, పలకవు, యెక్కడ చస్తున్నట్టు, ఆ" అని గర్జించింది. ఆవిడ గర్జన వినగానే బట్ట తడిసిపోయినంత పనయింది పెంటన్నకి. పల్లెటూర్లో పొట్టగడవక, పట్నానికి తరలి వచ్చిన పెంటన్న కొన్నాళ్లపాటు కుక్క కంటె హీనంగా బతకవలసి వచ్చింది. మాలినీదేవి గారింట్లో నౌకరుగా కుదిరినప్పట్నుండే పడుక్కోడానికి జాగా, తిండికి నాలుగు మెతుకులు దొరికేయి. అయితే ఎప్పుడు కోపం వచ్చి తనని పనిలోంచి తీసేస్తారో అనేభయం నిత్యం పెంటన్నని వెన్నాడుతూనే వుంటుంది. ఈ క్షణంలో మాలినీదేవి వేస్తున్న కేకలు, చిందులు చూస్తుంటే, తన నౌకరీకి యివాళే ఆఖ్రోజేమో అనే భయం చలిలా వాడ్ని పట్టి కుదిపేసింది. ఒణికిపోతూ " అమ్మగారమ్మగారు, తవరి పిలుపు యినపడ్లేదండమ్మా! రాతిరి కాడ్నుండి ఒకటే జొరం, సలీ, తలనొప్పండి. తెల్లార్నాక సలి కసింత తగ్గింది కానండమ్మ, బుర్ర మాతరం పేలిపోతందండి. ఈ తల బాత్తో గిలగిల్లాడి పోతున్నానమ్మా! నేకపోతే తవరు 'సుపీ' అంటే నాకిన పడదా తల్లీ? బాదకేనమ్మ పేణాలు ఉక్కిరి బిక్కిరయిపోతన్నాయి – సరి, నా బాధల్లెక్కలల్లా యిప్పడేలగాని, తవరు పొయ్యాన్న మేడ దిగొచ్చినారంటే, అరిజంటు పనయ్యుంటాది, సెప్పండమ్మ నానేటి సెయ్యాలో" అని ఎటెన్షన్ పోజులో చేతులు కట్టుకునిలబడ్డాడు పెంటన్న.

ఉస్సురని వూరంత పొడుగు నిట్టూర్పు విడిచిపెట్టి, మళ్ళీ పనస అందుకుంది మాలినీదేవి. " దిక్కుమాలిన చావొచ్చిపడిందే యింటి కివాళ! నాకూ తల్నొప్పయితే, నీకూ తల్నొప్పయితే, మరి లంచ్ పార్టీ యివాళ గట్టెక్కే మార్గవేవిటి? మనరోగాల్తోపాటు కరంటు క్కూడా రోగ వొచ్చి పడింది. మీది టేంకులో చుక్క నీరు లేదు. పన్నెండు కొట్టేటప్పటికి వూరంతమంది గెస్టులొచ్చి కూర్చుంటారు భోజనానికి. వాళ్లొచ్చేటప్పటి కరెంటు వస్తుందని నమ్మకవేవిటి? కరంటు రాకపోతే ముఖాలు, చేతులు కడుక్కోడానికి నీళ్ళు? ఇలాటి సమయాల్లో రిస్కుతీస్కోడం కుదర్దుగాని, పైని స్టీలు డ్రమ్ముంది. దానినిండా నీరు నింపాలి. ఆ పనయిం తర్వాత క్రోకరీ, కట్లరీ క్లీన్ చేసి టేబిల్ మీద సర్దాలి. ఈ పనన్నీ నువ్వే చేస్తావో, నీ పెళ్లావే చేస్తుందో నాకనవసరం. కాని పన్నెండు కొట్టేటప్పటికి నేచెప్పిన పన్లు పూర్తవ్వాలి. ఏదేనా పొరపాటొచ్చిందో, రేపట్నుంచీ నువ్వు మా ఇంట్లో పన్చేయ్యావు" అని వార్నింగిచ్చేసి, గిరుక్కున వెనక్కి తిరిగిపోయి, చరచరా మేడ మెట్లవైపు నడచి వెళ్లిపోతోంది మాలినీదేవి.

ఎంతో ప్రయత్నంమీద గబగబ నాలుగడుగులు వేసి, ఆమెకి కాస్త దగ్గరగా వచ్చి "తల్నొప్పికేదేనా మాత్తరుంటే యిప్పించండమ్మా! తవరు సెప్పిన పన్లన్నీ ఏనాగో ఓ నాగ నానే సెయ్యాలగాని, పచ్చి బాలింతరాలు నాపెల్లా వేటి సెయ్యిగల్దమ్మా యీవోల్ల" అని ప్రాధేయపడ్డాడు.

"ముందు పన్చూడు, మాత్ర వెతికి పంపి

## అత్తా – కోడళ్ళు

'తరుణీదారుణం'లో 'అత్తాకోడళ్ళు' అనే అంశంపై చర్చ సాగుతోంది.

"ఈనాటి అత్త ఒకప్పటి కోడలేనంటాను. మీరేమంటారు రమాకృష్ణగారూ?" అనడిగారు ఊర్మిళారావుగారు.

"అంతేకాదండీ ఈనాటి కోడలు ముందు ముందు అత్త అయ్యే అవకాశం కూడా వుందండీ. అది మరిచిపోకూడదు మనం" అని మధ్యలో మాధవీ చౌదరి తీవ్రంగా అందుకున్నారు.

రావ్, ఇప్పటి అత్త ఒకప్పటి కోడలయ్యే అవకాశం ఎక్కువగా వుందా? ఇప్పటి కోడలు ఒకప్పుడు అత్తయ్యే అవకాశం ఎక్కువగా వుందా? అని 'చర్చించు'కున్నారు.

ఆ తర్వాత "ఇప్పటి అత్త ఒకప్పటి కోడలైవట్టే, ఇప్పటి కోడలు ఒకప్పుడు అత్తయ్యే అవకాశం వుంది కనుక, అత్తాకోడళ్ళిద్దరూ సామరస్యంగా వుండాలని చెబుతూ చర్చ ముగిద్దాం" అన్నారు ఊర్మిళారావు అచ్చు అత్తగారిలాగే. ఫక్తు కోడళ్ళలాగే చర్చలో పాల్గొన్నవాళ్ళు తలలూపారు.

## జమిందారుల హాస్యగోష్ఠి

ఒకప్పుడు వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు, నర్సరావు పేట మల్రాజు గుండారాయుడు, మాజీవీటి అప్పారావు, చల్లపల్లి అంకినీడు మొదలైన జమిందారులు ఒక చోట హాస్యగోష్ఠి జరుపుతున్నారట.

అప్పుడు గుండారాయుడు "మనం చచ్చిపోయాక మన గురించి లోకంలో నల్గురూ ఏమని చెప్పకుంటారో తెలుసుకుందామా?" అన్నాడట. అంతా సరేనంటే సరేనని, "నువ్వే ఊహించి చెప్పు" అన్నారట.

దానికి గుండా రాయుడిలా అన్నాడట.

"అప్పారావు చచ్చిపోతే బైరాగోళ్ళంతా ఏడుస్తారు. నేనుపోతే భోగం వాళ్ళు ఏడుస్తారు. వేంకటాద్రినాయుడు లేకపోతే అందరూ 'అల్లో'మని ఏడుస్తారు... కాని అంకినీడు పోతే మాత్రం అంతా 'ఆహా!' అని సంతోషిస్తారు"


– పాందు రంగారెడ్డి బద్దిగం, కరీంనగర్

"స్తాను" అనేసి మాలినీదేవి మేడమీదికి వెళ్ళిపోయింది.

మేడ మీదికి వెళ్లేటప్పటికి, శాకాహార మాంసాహారాలు తయారు చెయ్యడంలో నలభీములని పేరు సంపాదించిన యిద్దరు వంటవాళ్ళు హాజర్లో వున్నారు. అకేషన్ తెలుసుకున్నాక, ఏఏ వంటకాలు చేస్తే బావుంటుందో చెప్పేరు వంటవాళ్ళు. ఆఫీసులో పని తక్కువా, రాబడి ఎక్కువా వుండే సీటు చూసే గుమస్తా ఒకాయన తైనాతూ ఇన్‌కమ్‌టేక్స్ ఆఫీసర్‌గారి ఇంట్లో పన్లన్నీ చక్కబెడుతూ వుంటాడు. అదిగో ఆ గుమస్తాగారే యీ వంట వాళ్ళని స్వయంగా దగ్గరుండి వెంటబెట్టుకొచ్చేడు. మెను ఓకే అవగానే, విందు వంటలకి కావలసిన దినుసుల లిస్టు తయారయింది. అవి నాణ్యం చేసి తేవడానికి జరూరుగా బజారుకి పరుగెత్తేరు వంటవాళ్లూ, గుమస్తాగారు.

ఈలోగా వంట గదిలో చూడవలసిన ఏర్పాట్లన్నీ యింటి వంటమనిషికి పురమాయించి, ఠంగున ఒంటి గంట కొట్టేటప్పటికల్లా ఘుమ ఘుమ లాడే లంచ్ టేబిల్ మీద రడీగా వుండాలని ఆర్డరువేసి, తనని సరిగ్గా పన్నెందు గంటలకి లేపవలసిందనిన్నీ, ఈ లోగా సాయాన్న దేవేంద్రుడు వేంచేసినా తనని డిస్టర్బ్ చెయ్యడానికి వీల్లేదని గట్టిగా వార్నింగిచ్చేసి, పడగ్గదిలోకి వెళ్ళిపోయింది మాలినీదేవి. ఆవిడ సరిగ్గా పడగ్గది తలుపు ముయ్యబోతున్న వేళకి, కింది నుంచి నీటిని తీసుకొచ్చి వాష్ బేసిన్ దగ్గర నిలబడి వున్న నిలువెత్తు సేలంస్టీల్ డ్రమ్ములో కుమ్మరిస్తూ, పెంటన్నగాడు బాధతో మూలిగిన మూలుగు ఆవిడ చెవిన పడింది. వెంటనే ' అరే, తల్నొప్పి మాత్రలు తెమ్మని గుమస్తాకి చెప్పడం మర్చిపోయానే! ఈ బ్లడీ తలనొప్పి కాదుగాని, ఏ ఒక్క విషయం గుర్తుండి చావడం లేదు' అని స్వగతంగా నొచ్చుకుని, 'పోనీ బీరువాలో ఏదేనా పెయిన్ కిల్లర్ వుందేమో చూద్దాం' అనుకొని బీరువా తెరిచిందావిడ. బీరువాలో ఓ అందమైన స్టీల్ బాక్సుంది. దాన్నిండా రకరకాల టేబ్లెట్సూ, కేప్స్యూల్సూ, ఏంప్యూల్సూ వున్నాయి. అవన్నీ వాతపట్లకీ, రక్తపోట్లకీ, మధుమేహాలకి, నిద్రపట్టడానికీ, యింకా గొప్ప గొప్ప వాళ్ళకి వచ్చే రకరకాల గమ్మత్తయిన జబ్బులకీ పనికొస్తాయి. మాలినీదేవిగారు వాటిని అటూ యిటూ కదిపి చూడగా, తలనొప్పికి పనికొచ్చే మాత్ర ఒకే ఒకటి కనపడింది. అయితే, అది మాత్రం లాకాయి లూకాయి టేబ్లెట్ కాదు. చండ ప్రచండవయిన డ్రగ్. ఒకే ఒక్క టేబ్లెట్‌తో ఎలాటి తలనొప్పికయినా నడ్డి విరగ్గొట్టవొచ్చు. అలాటి అరుదైన ఆ మాత్రని ఆప్యాయంగా చేతిలోకి తీసుకుని, ఆడ–హేమ్లెట్ లాగ స్వగతించడం మొదలెట్టింది మాలినీదేవి! "అయ్యో! ఒక్క మాత్రే వుందే! దీన్ని పెంటన్నగాడి కివ్వడవా? నేనే వేసేస్కోడవా? వాడి తలనొప్పి తగ్గడానికి దీన్ని వాడి కిచ్చేస్తే, మరి నా తలనొప్పి మాటేవిటి? ఈ పనుల హడావిడీ, వానా కాదుగాని, యిప్పుడప్పుడే మరో మాత్ర బజార్నుండి వొచ్చే ఆస్కారంలేదు. నా తలనొప్పిగాని తగ్గకపోతే, వచ్చే అతిథుల ముందు మాడుముఖం వేసుక్కూర్చోవాలి. నేను గాని వాళ్ళ ముందు వైవేషియస్‌గా కనిపించకపోతే, వాళ్ళే వనుకుంటారు? ఇంటికి భోజనానికి పిలిచి, మాడు ముహం వేసుక్కూర్చుందని అతిథులు భావిస్తే యింకేవన్నా వుందా? కొంపలంటుకుంటాయి! మా ఆయనగారి కెరియర్ ఎడ్వాన్స్‌మెంటూ, మంచి వూరికి ట్రాన్స్‌ఫరూ– యివన్నీ వుత్తుత్తి వూహలై కూర్చుంటాయి. అంచేత యీ మాత్రని నేనే వేసేసుకుంటాను. ఓ గంటలో తలనొప్పి సర్దుకుంటుంది. ఈలోగా గుమస్తా కూడా బజార్నుండి తిరిగొస్తాడు. అతగాడ్ని పంపించి, మరో మాత్ర తెప్పించి పెంటన్నకిస్తాను. అయినా వాడు నీళ్లు మోస్తూ మోస్తూ యిప్పుడీ మాత్రని వేసుకున్నా ప్రయోజనం వుండదు. మాత్రవేసుకోగానే కాసేపు కళ్ళు మూసుకు పడుక్కోవాలి. ఊరంత పని చెయ్యవలసిందుండగా, పడుక్కోడానికి వాడి కెక్కడ వీలవుతుంది? అంచేత, తాపీగా మరో మాత్ర తెప్పించి, వాడిపని పూర్తయ్యేక యిస్తాను. మింగి కాసేపు పడుక్కుంటాడు. ఈ విధంగా ఎంతో లాజికల్గా తన తలనొప్పినీ, పెంటన్న తలనొప్పినీ–వాటివాటి ప్రాధాన్యతల్నీ, ప్రయారిటీల్ని విశ్లేషించి–మాత్రని తనే మింగేసి, ఓ మగ్గుడు చిల్డ్‌బీర్ పుచ్చుకొని, పడుక్కుంది మాలినీదేవి. క్షణాల మీద బంగారం లాంటి నిద్ర పట్టేసిందావిడకి.

ఇవతల పెంటన్నగాడు తలనొప్పితోనూ జ్వరంతోనూ అందులేని బాధ పడుతూ, మూలుగుతూ, వాన కురుస్తున్నా చవటలు కక్కుతూ క్రింది నుండి మేడమీదికి నీళ్ళు మోస్తూనేవున్నాడు. బిందె బిందెకీ అమ్మగారు పంపిస్తానన్న తలనొప్పి మాత్ర కోసం ఆశగా ఎదురు చూస్తూనే వున్నాడు. మధ్యలో మరి బాధ భరించలేక, అమ్మగార్నడిగి తలనొప్పి మాత్రని తెమ్మని వంట మనిషి వెంకమ్మని బతిమాలేడు. దేవేంద్రుడు స్వయంగా వచ్చినా లేపడానికి వీల్లేదని అమ్మగారు వేసిన ఆర్డరు సంగతి చెప్పి, తన నిస్సహాయతని తెలియజేసిందావిడ.



"ఎవరి దగ్గరన్నా కొంచెం బ్రాందీ వుంటే ఇవ్వండి. ఇక్కడో గర్భిణీ స్త్రీ కళ్లు తిరిగి పడిపోయింది" అరిచాడొకాయన రైలుపెట్టెలో నుంచుని.

అది విని జాలిపడి పక్క పెట్టెలో వున్నాయన తన సూట్‌కేసు తెరిచి బ్రాందీ సీసా తీసిచ్చాడు.

వెంటనే దాని మూత తీసి గటగటా నాలుగు గుక్కలు తాగి "అమ్మయ్య ఇప్పుడు కొంచెం హాయిగా వుంది. అట్లాంటి హృదయవిదారకమైన దృశ్యాల్ని చూసి నేను తట్టుకోలేను" నిట్టూర్చాడాయన.

—గొల్లపూడి శైలజ, హైదరాబాద్

## "ఒరే, ఘటోత్కచా!"

ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారుగా పని చేసిన శ్రీ కూర్మా వేణుగోపాల స్వామిగారు చమత్కరించడంలోనూ, ప్రతి చమత్కారంలోనూ పేరు పొందిన వ్యక్తి.

ఏదో నాటకం జరుగుతున్నప్పుడు విద్యార్థులు గోల చేస్తుండగా కోపంతో స్టేజీ మీదకు వెళ్ళదాగా వచ్చిన ఆయనను చూచి "హాయ్, భీమా!" అని ఒక విద్యార్థి అరిచారు. వేణుగోపాలస్వామిగారు మైకుకు దగ్గరగా వెళ్ళి "ఒరే, ఘటోత్కచా!" అని అన్నారు. వెంటనే అర్థంకాక పోయినా, తర్వాత అందరూ తెరలు తెరలుగా నవ్వుకొన్నారా ప్రతి చమత్కారానికి.

– బద్దిగం పాండురంగారెడ్డి

"ఎంకమ్మ తల్లీ! ఈ నీళ్ళ మోత్తో నావి య్యాళ సచ్చిపోతాన్తల్లో! ఈ తలకాయ నొట్టి కెల్లి రెయిలింజను కింద ఎట్టేస్తానమ్మో!" అవి బాధతో గిలగిల్లాడిపోతూ, వలవల ఏడ్చేశాడు. వాడి బాధ చూడ్లేక, ఏవీ చెయ్యలేక నిస్స హాయంగా మనసులోనే విలవిల్లాడి పోయింది వంటావిడ. తన కోసం చేసుకున్న వేడి వేడి టీని వాడికిచ్చేసింది తాగమని. తను చెయ్యగలిగిన సాయం అంతే. మూలుగుతూ పెంటన్న టీ తాగుతుంటే, ఆవిడ తన ఆలో చనల్ని చెప్తకొచ్చింది. "ఒరే పెంటన్నా! తల నొప్పొచ్చిందనీ, జ్వరం వొచ్చిందనీ మందులు తాగీ మాత్తర్లు మింగి పడుక్కోడానికి మనవేం జమీందార్లవా, రాచబిడ్డలవా? రెక్కాడితే గాని డొక్కాడని దిక్కుమాలిన బతుకులు మనవి. పేరుకి మనం మనుషులంగాని, నిజంగా మనం మనుషులవేనా? నీకు జ్వరవయిాది, తల్నొప్ప యిాది, కడుపు నొప్పయిాది–ఇదిగో యిలా నీళ్లు మోస్తూనో, యిల్లూడుస్తూనో, వంట వండుతూనో చావాల్సిందేగాని, బొందిలో వూపిరున్నంత మట్టుకి, నడుంవాల్చడానిగ్గాని, దుప్పటి కప్తకొనివెచ్చగా ఓ గంట కునుకు తియ్యడానికి గాని మనం పెట్టి పుట్టలేదురా! లేచి వెళ్ళనాయనా వెళ్లు, ఇంకా డ్రమ్ము సగం కూడా నిండినట్టు లేదు. అమ్మగారు నిద్రలేచివప్పటికి పని పూర్తికాకపోతే, యిహ మన పనంతే, కస్సుమని లేస్తుంది."

టీ గళాసు కింద పెట్టి, బిందె అందుకొని, వుస్సురని లేచేడు పెంటన్న నీళ్ళ మోతకి.

◆

## పట్టాలపై ఎగిరే విమానం!

గంటకు 300 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రైలు సంగతి మీకు తెలుసా? ఈ రైలు జపాన్‌లోని బుల్లెట్ రైలే కదా అని మీరు అనుకుంటే పొరబడ్డారన్న మాటే! ఐరోపా నడిగడ్డన స్పెయిన్‌లో ఈ రైలు ఈ మధ్యనే ప్రయాణం ప్రారంభించింది. స్పెయిన్ రాజధాని నగరం మాడ్రిడ్ నుంచి వెనుకబడిన ప్రాంతమయిన అండ లూషియాలోని సెవిల్లి వరకు 475 కిలోమీటర్ల దూరం ఈ రైలు ప్రయాణం చేస్తోంది. సెవిల్లిలో మొన్నీ మధ్యనే "ప్రపంచ వాణిజ్య సంత" ఒకటి 1000 కోట్ల రూపాయలతో ప్రారంభమయింది. అండలూషియా ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం 520 కోట్ల రూపాయల ఖర్చుతో మెరపు రైలును ప్రవేశపెట్టారు. ఇది మాడ్రిడ్‌లో బయల్దేరిన మూడు గంటలలోగా సెవెల్లి చేరుకుంటుంది. దాని ఇంజను బోగీలు అన్నీ కూడా రాకెట్‌ల మాదిరిగా వుంటాయి. రైలులో విడియో ఆటలు ఇతర వినోదాలు వున్నాయట! ప్రపంచ సంత సమయంలో 25 లక్షల మంది ఈ రైలులో ప్రయాణం చేయగలరని అంచనా వేశారు. దీని కోసం రెండు లక్షల మంది ముందుగానే ఏనాడో టిక్కెట్‌లను రిజర్వ్ చేసుకున్నారు. ఈ మెరపు రైలు పేరు "అవే". అంటే 'విహంగం'. ఇది విహంగం కాదని, పట్టాలపై ఎగిరే విమానమని స్పానిష్ అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నారు.

—వి.ఆర్.


# కండ్లకు సాంప్రదాయ సిద్ధమైన సంరక్షణ శింగార్ కాజల్




కాటుకను తయారు చేయడంలో అవలంబించే పురాతన ఆయుర్వేద సాంప్రదాయ పద్ధతులకు పునర్జీవం పోసింది - శింగార్. శింగార్ ప్రత్యేకించి మీ కండ్లకు ఎంతో మంచిది. ఎందుకంటే హాయిని మరియు అలసటనుండి పూర్తి ఉపశమనాన్ని కల్గిస్తుంది. అంతేగాక దీనికిగల మృదువైన నల్లని నీడలు కండ్లకు చక్కని అందాన్ని కల్గించి అవి మిలమిలా చేస్తుంది.



MARKETPULSE/PK/69 TL

Ⓢ శింగార్®  భారతీయ నారీమణితో కలిసివుంటుంది. 30 సంవత్సరాలనుండి.